

కరీంనగర్: యజ్ఞవరహాస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి గంగుల, కుటుంబ సభ్యులు



వెల్గటూర్: మ్యానిఫెస్టోను చూపుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్



అక్కన్నపేట: హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్ ఎన్నికల ప్రచారానికి భారీగా తరలివచ్చిన జనం



చిగురుమామిడి: ఎన్నికల ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న హుస్నాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీశ్ కుమార్



ఎల్లారెడ్డిపేట: బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, తదితరులు



జగిత్యాల: నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



కోరుట్ల రూరల్: నాగులపేటలో బీఆర్ఎస్ నాయకుల ర్యాలీ



వేములవాడ రూరల్: మల్లారంలో ఎన్నికల ప్రచారంలో చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు గొర్రె పిల్లను అందజేసిన గొల్లకుర్మలు



గోదావరిఖని: ప్రజా అంకిత యాత్రలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్



బొమ్మకల్‌లో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి గంగుల కమలాకర్



జమ్మికుంట: సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

# కారు.. ప్రచార జోరు

- దూసుకెళ్తున్న బీఆర్ఎస్
- ఊరూరా ప్రచారం.. జనంతో మమేకం
- కలియదిరుగుతున్న అభ్యర్థులు.. రోడ్‌షోలు, ర్యాలీలు
- పల్లె, పట్టణాల్లో పెరుగుతున్న మద్దతు.. బీఆర్ఎస్ వెంటే ఉంటామంటూ తీర్మానాలు
- పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి భారీగా వలసలు
- రామగుండంలో ఎమ్మెల్యే చందర్ ప్రజా అంకిత యాత్ర
- మంథని, పెద్దపల్లిలో జడ్పీ చైర్మన్ మధు, ఎమ్మెల్యే దాసరి ఆధ్వర్యంలో భారీగా చేరికలు

గులాబీ జోష్‌మీదున్నది. ఎన్నికలు దగ్గర పడుతున్నా కొద్దీ ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నది. ప్రతిపక్షాలు అందుకోలేని ఎత్తులో పరుగులు పెట్టిస్తున్నది. ఇంటింటికీ చేరువవుతూ, మద్దతు కూడగడుతున్నది. కాగా, ఎక్కడికి వెళ్లినా గులాబీ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై వివిధ పార్టీల కేడర్ అంతా ఇంటి పార్టీలో చేరిపోతున్నది. ఇంకా ప్రతిపక్షాలు అభ్యర్థుల ఎంపికలోనే ఉండగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడ చూసినా గులాబీ దళాల సందడే కనిపిస్తోంది.

- రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ)

సిరిసిల్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ దూసుకెళ్తున్నది. సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పవర్‌లూమ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్‌కుమార్, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవిందర్‌రావు కలిసి కార్యకర్తలతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. రూరల్ మండలం లింగంపల్లి, హన్మాజీపేట, బొల్లారం, మల్లారం, జయవరం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ఒకసారి అవకాశం ఇవ్వాలని, బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి అసెంబ్లీకి పంపాలని కోరారు. గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామంలో మానకొండూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రజా గర్జన సభ నిర్వహించారు. అలాగే తిమ్మాపూర్‌లోని పార్టీ ఆఫీస్‌లో పోలంపల్లి, నర్సింగాపూర్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులకు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరగా, కండువా కప్పి ఆహ్వానించారు. గంగాధర మండలం మధురానగర్‌లో బీఆర్ఎస్ మండల కార్యాలయాన్ని చొప్పదండి అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. నాయకులతో సమావేశమయ్యారు. విలేకరులతో మాట్లాడారు.



కరీంనగర్: బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు స్వాగతం పలుకుతున్న బొమ్మకల్ గ్రామస్తులు



తిమ్మాపూర్: పార్టీలో చేరిన యువకులకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న మానకొండూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి



మంథని: కమాన్‌పూర్‌లో యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, ఈద శంకర్‌రెడ్డి



సుల్తానాబాద్ : ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సతీమణి పుష్పలత



గంగాధర: మధురానగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చొప్పదండి అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్